కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతున్న శంకర్‌నాయక్

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 11: ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని చెరువుకొమ్ము తండాకు చెందిన సుందర్ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లునావత్ అశోక్‌నాయక్, నర్సింగ్ వెంకన్న, మండుల రఘు, రామచంద్రు, మహేశ్ ఉన్నారు.

తొర్రూరులో నిరసన తెలుపుతున్న పీడీఎస్‌యూ నాయకులు

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

తొర్రూరు, ఫిబ్రవరి 11: కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగ సమస్యల పరిష్కారానికి సరైన నిధులు కేటాయించకుండా విస్మరించిందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి భూక్యా సంతోష్ అన్నారు. విద్యారంగానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు సరిగా చేయలేదని, అందుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం తొర్రూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తానని ఇచ్చిన హామీ మరిచి కేవలం 9 శాతం మాత్రమే కేటాయించడం సరికాదన్నారు. వెంటనే బడ్జెట్‌ను సవరించి 15 శాతం నిధులు కేటాయించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 16న చేపట్టనున్న సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ సందర్భం గా విద్యా సంస్థలను బంద్ చేసి తమ నిరసన తెలియజేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రవీణ్, సాయి, సంతోష్, సిద్ధు, రాజేందర్, సురేశ్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తొర్రూరు, ఫిబ్రవరి 11: ఆకేరు వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్సై జగదీశ్ ఆదివారం తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇసుక ట్రాక్టర్లను మైనింగ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాకలుయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఉబ్బపెల్లి శాంత** W/o: **వెంకన్న, వయస్సు :** 35సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** మరిపెడ గ్రామం మరియు మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి బప్పులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : మున్సిపాలిటీ, మరిపెడ, మండలం, మండల పరిషత్తు, మరిపెడ, జిల్లా పరిషత్తు, మహబూబాబాద్ మరియు జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్‌రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల మరిపెడ గ్రామంలోని ఖాళీ స్థల సర్వే నెం. 308/2 మింజుమలే ప్లాట్ నెం.77లోని ఖాళీ స్థల విస్తీర్ణము : 204.16 చ॥గ॥లు సమము 170.70 చ॥మీ॥ **డాక్యుమెంట్ నెం. 9148/2019** ఇందు ఎలాంటి నిర్మాణములు కట్టడములు లేదు. ఏ వార్డు/బ్లాక్ నకు సంబందిచినది కాదు. ఇట్టి స్థిరాస్తినకు హద్దులు: **తూర్పు:** అమ్మిన వారి స్థలము, **పడమర:** 33 ఫీట్ల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం.76, **దక్షిణము :** ప్లాటు నెం.78.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

నీరు వృథా.. రైతు వ్యథ..

- చేపల వేట కోసం పెద్ద చెరువు ఖాళీ
- ఆందోళన చెందుతున్న ఆయకట్టు రైతులు

తూముల నుంచి వృథాగా పోతున్న నీరు

కాల్వలో వృథాగా పోతున్న బయ్యారం పెద్ద చెరువు నీరు

బయ్యారం, ఫిబ్రవరి 11: మండల పరిధిలోని పెద్ద చెరువు నీరు కొన్ని రోజులుగా వృథాగో పోతుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా వానకాలంలో తొలకరి వర్షాలు కురవగానే జిల్లాలోనే ప్రథమంగా బయ్యారం పెద్దచెరువు గరిష్ఠ నీటిమట్టం 16.6 అడుగులకు చేరడంతో అలుగు పడుతుంది. ఆయకట్టు రైతులు ముందుగానే అనందంగా పంటలు సాగు చేసుకునేందుకు సిద్ధమవుతారు. బయ్యారం, గార్ల మండలాల్లో ప్రతి ఏటా ఖరీఫ్‌లో సుమారు 15 వేల ఎకరాలకు ఈ చెరువు ద్వారా నీరు అందుతుంది. అనంతరం తైబందీ ద్వారా కొందరు రైతులకు యాసంగి సాగు కోసం నీరు అందించడం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది నీటి నిల్వ తక్కువగా ఉన్న కారణంగా ఇరిగేషన్ అధికారులు తైబందీకి అనుమతి ఇవ్వలేదు. ఈ క్రమంలోనే పెద్ద చెరువులో కొన్ని రోజులు ఏడు అడుగుల వరకు నీరు ఉండగా.. గత కొన్ని రోజులుగా రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పెద్ద చెరువు నీటిని తూముల ద్వారా కాల్వలకు వదలడంతో వృథాగా పోయి ఐదు అడుగులకు తగ్గింది. నీరు వృథా అవుతుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. వానకాలంలో వర్షాలు ఒకవేళ ఆలస్యమైతే నిల్వ నీటితో నారు మడులు పోసుకు నే అవకాశం ఉన్నదని అన్నదాతలు పేర్కొంటున్నారు. నీటి వృథాతో ఇబ్బంది తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోని చేపలు పట్టుకునేందుకు సం బంధిత గుత్తేదారులే నీటిని వదిలేసి చెరువు ఖాళీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. నీరు వదిలే తూములకు లాక్ ఉండడం, నీటిని కాపాడేందుకు ప్రత్యేకంగా లష్కర్ ఉండగా ఏలా వృథాగా పోతోందని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెరువు నీరు వృథాను అరికట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్‌ను వివరణ కోరగా కాల్వల్లో నీరు వృథాగా పోతుందని రైతులు తెలుపడంతో తూములు లాక్ చేసి, ఆపేశామని తెలిపారు.

'చలో నల్లగొండ'ను విజయవంతం చేయాలి

- జల హక్కులను కాపాడేందుకు భారీగా తరలిరావాలి
- రాష్ట్రంలోని ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు అవగాహన లేదు
- ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా.. అధైర్యపడొద్దు..
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

పెద్దవంగర, ఫిబ్రవరి 11: రాష్ట్ర జల హక్కులను కాపాడేందుకు ఈనెల 13న తలపెట్టిన 'చలో నల్లగొండ' సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముత్తినేని శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ విశాంత్రి తీసుకుంటుండగా ఆయను పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఉండే హక్కులను కాపాడుకున్నామని, కేవలం రెండు నెలల వ్యవధిలోనే చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు అవగాహన లేదని ఎద్దేవా చేశారు. మేడిగడ్డలో జరిగిన చిన్న తప్పిదంతో.. ఆ పార్టీ నాయకులు 'కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లు' వ్యవహరించడం తమ అవివేకానికి నిదర్శనమన్నారు. మాజీ సీఎం కేసీఆర్ మంచి ఆలోచనతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారని, దానిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం కాంగ్రెస్ నాయకులకు ఉన్నదన్నారు. రాజకీయ దురుద్దేశంతో ప్రాజెక్టులను భ్రష్టు పట్టించాలని చూస్తే అది వారి అమాయకత్వమేనని ఎద్దేవా చేశారు. నల్లగొండలో నిర్వహించనున్న సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు బస్సులు, వాహనాలను ఏర్పాటు చేస్తామని, గ్రామాల్లో నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని పేర్కొన్నారు.

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటా..

నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అందరికి అందుబాటులో ఉంటానని, ఏ ఒక్కరూ అధైర్య పడొద్దని మాజీ మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఆపద ఉంటే అండగా ఉంటానన్నారు. అదేవిధంగా చిట్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు పోతిగంటి ప్రవీణ్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతుండడంతో పరామర్శించారు. తొర్రూరు ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు సోమనర్సింహారెడ్డి, సుధీర్‌కుమార్, మల్లికార్జునచారి, ఉషయ్య, వెంకటేశ్వర్లు, సతీశ్, కుమారస్వామి పాల్గొన్నారు.

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

కర్కాల గ్రామంలో దుర్గామాత ప్రతిష్ఠాపన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ సురేఖ సురేందర్‌తో కలిసి మాజీ మంత్రి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కంఠాయపాలెంలో సీపీఎం మండల కార్యదర్శి యాకూబ్ కుమారుడి వివాహానికి హాజరయ్యారు. హరిపిరాల మాజీ ఎంపీటీసీ నానునాయక్ భార్య ఇటీవల మరణించడంతో అమర్‌సింగ్ తండాలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

చిన్నారుల మృతి బాధాకరం

ఎంపీపీ చిన్న అంజయ్య

తొర్రూరు, ఫిబ్రవరి 11: సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు మృతిచెందడం బాధాకరమని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ ముద్దం విక్రమ్‌రెడ్డి, నాయకులు అన్నారు. ఆదివారం విద్యార్థుల మృతదేహాల వద్ద వారు నివాళులర్పించారు. నిరుపేద బుడగ జంగాల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని ఎంపీపీ అంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్ కోరారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఎం వీరారెడ్డి, కిన్నెర రమేశ్, కాంగ్రెస్ నాయకులు కందాడి అచ్చిరెడ్డి, ఎం మహబూబ్‌రెడ్డి, సీనియర్ నాయకులు కిన్నెర తులసీరామ్, తూర్పాటి నాగరాజు, గూడేల్లి ఎల్లయ్య, కిన్నెర యాకయ్య, కల్యాణం సైదులు, శ్రీను, కిన్నెర రమేశ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

విద్యారంగానికి తొలి ప్రాధాన్యమివ్వాలి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 11: రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగం బలోపేతానికి తొలి ప్రాధాన్యమివ్వాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన టీఎస్‌యూటీఎఫ్ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్య ప్రభుత్వ రంగంలో ఉంటేనే సామాజిక అసమానతలు తొలగించబడతాయన్నారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తే బాగుండేదన్నారు. ప్రభుత్వం ఆలోచన చేసి అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాలలను పబ్లిక్ స్కూల్స్‌గా మార్చాలన్నారు. ఎన్నికల హామీ ప్రకారం.. సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, నాగమల్లేశ్వర్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన బాలుర జట్టు

నెల్లికుదురు, ఫిబ్రవరి 10: క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు మెండుగా లభించి బంగారు భవిష్యత్ ఉంటుందని కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సురేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 16 నుంచి 19 వరకు సూర్యపేట జిల్లా చింతలపాలెం మండలం మర్రిగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ప్రతిభ కనబర్చిన బాలబాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు పిడుగు మురళి, జిల్లా బాధ్యులు ఘనపురం సోమన్న, వ్యాయామ ఉపాధ్యాయులు చాంప్లానాయక్, వరప్రసాద్, శరత్, రాజు, సురేశ్, వసంత, శ్రీలత, భవాని, నెల్లికుదురు మండల కబడ్డీ అసోసియేషన్ సభ్యులు పులి రాజు, బిట్ల విజయ్ కుమార్, కొత్తపల్లి మహేశ్, సందీప్, అనిల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

గురువు కుమార్తె వివాహానికి ఆర్థిక సాయం

రూ.1.55 లక్షలు అందించిన పూర్వ విద్యార్థులు

కేసముద్రం, ఫిబ్రవరి 11: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు తమ గురువు కుమార్తె వివాహానికి రూ.1.55 లక్షల విరాళం అందించారు. గ్రామానికి చెందిన పెరుమాండ్ల ఎల్లగౌడ్– రేణుక దంపతులు 1988 సంవత్సరంలో నవజ్యోతి పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించి ఎంతో మంది విద్యార్థులకు విద్యను అందించారు. కాగా హెచ్ఎం ఎల్లగౌడ్–రేణుక దంపతుల కుమార్తె రమ్య వివాహం ఆదివారం జరుగుతున్నదని తెలుసుకున్న కొందరు విద్యార్థులు వాట్సాప్‌లో గ్రూప్ ఏర్పాటు చేసుకొని రూ.1.55లక్షల విరాళాలు సేకరించి కల్యాణ మండపంలో అందించారు. పూర్వ విద్యార్థులు చందా గోపి, పెరటి జైపాల్‌రెడ్డి, పరుపాటి సురేందర్‌రెడ్డి, గంట సోమిరెడ్డి, వేముల రాజేశ్ గౌడ్, కూన ఓంకార్, ఆకుల మహేశ్, ఎర్రంశెట్టి వెంకన్న, సామల దిలీప్, అనుమాండ్ల వినోద, యాల్ల శ్రీను, బొబ్బ పవన్, చింతనూరి వెంకన్న, చిలుకూరి రాజు, బేతు విజయ్ ఉన్నారు.

ఆర్యవైశ్యులు సంఘటితంగా ముందుకు సాగాలి

ప్రమాణస్వీకారం చేయిస్తున్న గౌరీశంకర్

తొర్రూరు, ఫిబ్రవరి 11: ఆర్యవైశ్యులు ధానధర్మాల్లో అగ్రభాగంలో నిలిచారని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ప్రొద్దుటూరి గౌరీశంకర్ అన్నారు. ఆదివారం తొర్రూరులోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవీమాత ఆత్మార్పణం సందర్భంగా హోమం, పూజా కార్యక్రమాల అనంతరం నూతన కార్యవర్గ ప్రతినిధులతో ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా చలువాది సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల నాగేశ్వర్‌రావు, కోశాధికారిగా దారం కుమారస్వామి ప్రమాణస్వీకారం చేసి అతిథుల సమక్షంలో వాసవీ మాత్ర చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గౌరీశంకర్ మాట్లాడుతూ.. వాసవీ మాత ఆలయ అభివృద్ధికి సంఘటితంగా ముందుకు సాగాలని సూ చించారు. ఆర్యవైశ్య జిల్లా మహాసభ ప్రధాన కార్యదర్శి వజినపల్లి అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఆల య అభివృద్ధికి నూతన కార్యవర్గం చేపట్టే కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ముందస్తుగా రూ.లక్ష విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్‌ల బాధ్యులు బిజ్జాల వెంకటరమణ, సామ రామ్మూర్తి, వజినపల్లి దీప, మచ్చ సోమయ్య, బిజ్జాల అనిల్, మచ్చ సురేశ్, ఉపేందర్, రవి, గాయత్రి, లింగమూర్తి, శైలజ, అలయ కమిటీ పూర్వ అధ్యక్షుడు బీ నారాయణ, ఎం రాజేశ్వరి, మోహన్‌రావు పాల్గొన్నారు.

భూక్యా లక్ష్మణ్ నాయక్‌కు సన్మానం

డోర్నకల్, ఫిబ్రవరి 11: మండలంలోని సిగ్నల్ తండా నాయకుడిగా ఎన్నికైన భూక్యా లక్ష్మణ్ నాయక్, కరోబార్ అజ్మీరా రమేశ్‌ను ఆదివారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న శాలువాతో ఘనంగా సన్మానించారు. భూక్యా పాండునాయక్, భద్రూనాయక్, శ్రీరామ్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 11: ఈ నెల 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ నందులాల్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మోడల్ కూరగాయల మార్కెట్ సమీపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రాజకీయాలకు అతీతంగా బంజారాల సంఘాలు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జయంతి వేడుకలు నిర్వహించాలన్నారు. 15న ఐచ్చిక సెలవు దినం కాకుండా ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూక్యా స్రవంతి, పూజాబాయి, నరేందర్, సుమన్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 11: జిల్లాలో ఆదివారం 9 కేంద్రాల్లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ (జనరల్) 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 2,974 మంది విద్యార్థులకు 2,805 మంది హాజరవగా, 169 మంది గైర్హాజర్ అయినట్లు ఆర్‌సీవో ప్రత్యూష తెలిపారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ ఆకస్మికంగా పరిశీలించారు. మిగతా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ముందుగానే నోటీస్ బోర్డులో హాల్ టికెట్ల నంబర్లు, అన్ని రకాల సదుపాయాలను సిద్ధం చేశారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

డోర్నకల్, ఫిబ్రవరి 11: రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో ఆదివారం జరిగింది. ఇన్‌చార్జి జీఆర్‌పీ ఎస్సై భాస్కర్‌రావు కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా అల్వాల మండలం తిరుమలగిరి నల్లపోచమ్మ టెంపుల్, సుభాష్‌నగర్‌కు చెందిన గంపలోలు వీరనాథ్ (36) ఆదివారం రైల్వేస్టేషన్ రోడ్డు నంబర్ 5 వద్ద గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. రైల్వేస్టేషన్ ఎస్ఎస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం అన్నం ఫౌండేషన్ సహకారంతో ఖమ్మం ఏరియా దవాఖాన మార్చూరీకి తరలించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి

పెద్దవంగర, ఫిబ్రవరి 11: కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు ముద్దసాని సురేశ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. నియోజకవర్గంలో భూకబ్జాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, నెహ్రూనాయక్, రమణారెడ్డి, వెంకన్న, మురళి, శ్యాం, సీతారాంనాయక్, కరుణాకర్, వేణు, సతీశ్, సైదులు, ముఖ్య, అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు నిత్యావసరాల పంపిణీ

దంతాలపల్లి, ఫిబ్రవరి 11: దంతాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలోని కార్మికులకు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త సేను రాజేశ్ నిత్యావసర సరకులు అందజేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తూ, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు కృషి చేస్తున్న 12 మంది జీపీ కార్మికులకు రాజేశ్ తండ్రి సేను భిక్షమయ్య జ్ఞాపకార్థం రెండు నెలలకు సరిపడ నిత్యావసర సరకులను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో యాకయ్య, వెంకటేశ్వర్లు, ఉమేశ్ పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

సమ్మెను జయప్రదం చేయాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 11: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలు, ప్రధానమంత్రి మోదీ సర్కార్ వైఫల్యాలను నిరసిస్తూ ఈనెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని భారత రైతు కూలీ సంఘం తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు ఊడుగుల లింగన్న పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సమ్మె పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల్లో రైతాంగం, కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. ప్రధాని మోదీ విధానాల వల్ల మధ్య తరగతి ప్రజల జీవితాలు అతలాకుతలం అయ్యాయని ఆరోపించారు. చిర్ర యాకన్న, తొట్టి హరీశ్, భిక్షపతి, సందీప్, వెంకన్న, రాందన్, యాదగిరి, వెంకన్న పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన సురేశ్ ఇటీవల ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యుల పరిస్థితిని గమనించిన స్నేహితులు ఆదివారం మునిగలవీడు జడ్పీఎస్ఎస్‌లో 2009–2010 విద్యార్థులు సురేశ్ కుటుంబ సభ్యులకు రూ.70వేల ఆర్థిక సాయం అందజేశారు. తాము చదువుకున్న స్కూల్‌కు సైతం రూ.15 వేలను విరాళంగా అందించినట్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

బాధితుడికి సాయం అందజేత

కేసముద్రం: మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన గడ్డం రవి కాలుకు ఆపరేషన్ కావడంతో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆదివారం రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో మెరుగైన వైద్యం చేయిస్తానని తెలిపారు. ఆయన వెంట దామరకొండ ప్రవీణ్‌కుమార్, శీలం మునేశ్, కొండ సురేశ్, రేసు సురేశ్, లింగాలత ఐలయ్య, మిరాయాల సురేశ్, సన్నీ ఉన్నారు.

ఐడియా అదిరింది

చేనులో ఏర్పాటు చేసిన మైకును చూపుతున్